క్లుప్తంగా

సమన్వయంతో అభివృద్ధి సాధించాలి



వంగూరు: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధివైపు తీసుకెళ్లాలని ఎంపీపీ భీమమ్మ లాలూయాదవ్ అన్నారు. గురువారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎంపీ, ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఆయా సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సంధ్యారాణి, ఎంపీడీఓ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ భీష్మనాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు హమీద్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మురుగు కాల్వల పరిశీలన



కల్వకుర్తిరూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు నిర్వహిస్తున్నాయని ఎంపీడీఓ అంజనేయులు తెలిపారు. గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని జీడిపల్లిలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా శిక్షకులు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టే కార్యక్రమంపై సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్పన, ఉపసర్పంచ్ ఖాజ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆంజనేయులు చేయి మేస్త్రీ మిషన్‌లో పడి పనిచేయడంలేదు. ఈ మేరకు బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితుడికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కల్వకుర్తిరూరల్: కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పోతుగంటి నరేందర్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ దాడిలో పూర్తి బాధ్యత గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌దే అన్నారు. బాలుడి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

వైభవంగా రథోత్సవం

వెల్దండ: మండల పరిధిలోని గుండాలలో శ్రీ అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం తెల్లవారుజామున ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న రథోత్సవాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో భక్తులు చిన్న రథోత్సవాన్ని లాగారు. ప్రతి ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చకులు బాలస్వామిశర్మ, కృష్ణయ్యశర్మ, సురేష్‌శర్మ, నరహరి శర్మ, వీరేశం, సంతోష్, శివ ఉన్నారు.

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

వెల్దండ: మండల పరిధిలోని అజిలాపూర్‌లో గురువారం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ హాథ్ సే హాథ్ జోడో ఇంటింటి ప్రచారం చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలను ప్రజలు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు సైనికులా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మమ్మ, సింగల్‌విండో డైరెక్టర్ నరేష్, కాంగ్రెస్ నాయకులు పర్వత్‌రెడ్డి, పుల్లయ్య, మధుసూధన్‌రెడ్డి, శేఖర్, మల్లేష్‌గౌడ్, సత్తయ్యగౌడ్, మల్లయ్యగౌడ్, శేఖర్, మల్లేష్, శివ, జంగయ్య, దశరథం ఉన్నారు.

నేడు సమావేశం

లింగాల: మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయంలో మార్చిలో జరిగే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల నిర్వహణకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ కోనేటి తిరుపతయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, కుల సంఘాల వారు పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని సర్పంచ్ కోరారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు.

కంటి పరీక్షలు చేయించుకోండి

జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్

పెద్దకొత్తపల్లి: జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ సూచించారు. నక్కలపల్లిలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకుంటే అవసరం ఉన్న వారికి ఆపరేషన్లు ఉచితంగా చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధిక, వార్డు సభ్యులు కాశమ్మ, శ్రీనివాసులు, బక్కమ్మ, కృష్ణారెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, కార్యదర్శి శిరీష, వైద్య సిబ్బంది చంద్రశేఖర్, అరుణ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. మండలంలోని తుర్కలపల్లితో పాటు మూడు శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. మూడు శిబిరాల ద్వారా 665 మందికి కంటి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్

పరీక్షలు నిర్వహించి 58 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.

తాడూరు: ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సింగిల్ విండో చైర్మన్ ఎండీ సమ్మద్ పాష అన్నారు. మండలంలోని ఇంద్రకల్‌లో కొనసాగుతున్న కంటి పరీక్షా కేంద్రాన్ని సర్పంచ్ రమణతో కలిసి పరిశీలించారు. వైద్య సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీలర్ శ్రీశైలం, ఎంపీటీసీ సభ్యురాలు సవిత ఉన్నారు.



ఇంద్రకల్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి డాక్టర్ ఇస్మాయిల్

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

వెల్దండ: మండల పరిధిలోని కొట్రగేట్ వద్ద తుల్జా భవాని మాత, సంత్ సేవాలాల్ మహరాజ్ నూతన దేవాలయ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కొట్రగేట్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్‌సేవాలాల్ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు, గిరిజన సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా నుంచి ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లాల్సిన యాత్రికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఇప్పటినుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉందన్నారు. 2023 హజ్ యాత్రకోసం చేసుకునే ఆన్‌లైన్ దరఖాస్తులను మార్చి 10 వరకు అందజేయాలని సూచించారు. పాస్‌పోర్టుతో పాటు పాస్‌ఫొటోలు, ఆధాకర్‌కార్డు, పాన్‌కార్డు, కోవిడ్ టీకాలు వేసుకున్న సర్టిఫికెట్ జతపరచాలన్నారు. సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. అబ్దుల్ హక్, కార్యదర్శి అలహాద్, ఇబ్రహీం, సయ్యద్, అజీముద్దిన్, అబ్దుల్, అమీద్, రహీంఖాన్, ఏజాస్, సలీం పాల్గొన్నారు.

ఎన్‌ఎంఆర్ ఉద్యోగి వేతనాలు చెల్లించాలి



ఆర్‌అండ్‌బీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఆర్‌అండ్‌బీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఎన్‌ఎంఆర్ ఉద్యోగి వేతనాలు వెంటనే చెల్లించాలని, అధికారి వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్‌అండ్‌బీ కార్యాలయం ఎదుట ఉద్యోగులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎంఆర్ ఉద్యోగి రాంచంద్రయ్యకు గత 20 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, ఫలితంగా ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడి పూట గడవడమే ఇబ్బందిగా మారిందన్నారు. జీతం అడిగితే అధికారులు వేధిస్తున్నారని అన్నారు. తాను ఎవ్వరికి చెప్పాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ప్రభుత్వం శాఖపరమైన పనులు కాకుండా సొంత పనులు చేయించుకుంటున్నారని ఆరోపించారు. గ్యాంగ్‌మెన్‌లు నమస్తే పెట్టడం లేదని ఒక డిప్యూటీ అధికారి వేధిస్తున్నారని, జిల్లాలో అతను ఏం పని చేస్తే సరిపోతుందో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. రాంచంద్రయ్యకు ఇవ్వాల్సిన వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌అండ్‌బీ ఈఈ భాస్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు, వర్క్ చార్టర్ వెంకటరెడ్డి, నాయకులు జంగయ్య, శేఖర్, శివరాములు, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు అందించాలి

కందనూలు: జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని టీయూడబ్ల్యూజే–హెచ్143 నాయకులు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, మెమొంటోతో సన్మానించారు. అనంతరం జర్నలిస్టుల కుటుంబాల కోసం కంటి వెలుగు శిబిరాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్‌కు, డీపీఆర్‌ఓ సీతారాం ద్వారా లిఖిత పూర్వకంగా కోరారు. యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, శేఖరచారి, ఖానాపురం ప్రదీప్ కుమార్, సురేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

బీజేపీదే అధికారం

తాడూరు: రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండ నాగేశ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని తిరుమలాపురం ప్రజాగోస, బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రయోజనకారంగా ఉన్నాయన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశంలో కోట్లాది గృహాలను నిర్మించామన్నారు. రాష్ట్రంలో 9 ఏళ్లుగా అర్హులైన పేదలకు గృహాలు నిర్మించకపోవడం చేత అన్ని వర్గాల ప్రజలు పేదలు, వృత్తి పనివారు ఉపాధి అవకాశాలు లేక



మాట్లాడుతున్న కొండ నాగేశ్

అల్లాడుతున్నారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి, బీజేపీ మండల అధ్యక్షుడు లోహిత్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, రాము పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పూజలు



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఈదమ్మ మాందాత దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, సర్పంచ్ భూపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని ఎమ్మెల్యే కోరారు.

మరమ్మతు పనులు నాణ్యతగా చేపట్టాలి

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో కొన్ని రోజులుగా చవుట చెరవు రోడ్డు విస్తీర్ణ పనులు దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అందులో పనుల నాణ్యత లోపించిందని గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ దగ్గర ఉండి నిర్మాణ పనులను నాణ్యతగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఖలీల్, మూలె వెంకటేష్, కంటె వెంకటస్వామి, నాగేష్ పాల్గొన్నారు.



చవుట చెరువు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

ఉపాధి పనుల పరిశీలన



మన్ననూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి కల్పించడం కోసం నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ రామ్మోహన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మన్ననూర్‌కి చెందిన నిరంజన్ వ్యవసాయ పొలంలో భూమికి వాలుకట్టల పనులు చేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడారు. కూలీలకు ప్రస్తుతం రోజుకు రూ.257 చెల్లిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీఓ వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎంఈఓ రామారావు అన్నారు. గురువారం పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను పర్యవేక్షణ బృందాలు పరిశీలించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల మార్కులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, అర్జునయ్య, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, సీఆర్‌పీలు తిరుపతయ్య, పత్య, హన్మంత్ పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న ఎంఈఓ, జీహెచ్‌ఎంలు

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

పెద్దకొత్తపల్లి: మండలంలోని మారేడుదిన్నె, యాపట్ల, కొత్తయాపట్లలలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ మధు తెలిపారు. ఈ మేరకు 4,308 గొర్రెలకు, 4,438 మేకలకు నట్టల నివారణ మందులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, సలీం, కర్ణాకర్‌రెడ్డి, వేమారెడ్డి, శ్రీను, యాదగిరి పాల్గొన్నారు.

చారకొండ: ప్రభుత్వం గొర్రెలు, మేకల సంరక్షణ కోసం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందిస్తున్నట్లు పశువైద్యాధికారి శివకుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని జూపల్లిలో జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేపట్టారు.సర్పంచ్ మల్లీశ్వరి పంపిణీ జీవాలకు మందులు వేసి ప్రారంభించారు. బాల్‌రాజు, పశువైద్యాధికారులు మధర్ ఉన్నారు.

వెల్దండ: మండల పరిధిలోని చెదురుపల్లి, ఉబ్బలగట్టుతండా, పోషమ్మగడ్డతండా, ఈదమ్మబండతండాలలో గురువారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ గొర్రెల కాపల రైతులు నట్టల నివారణ మందులను తాగించి వ్యాధుల భారినపడకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై జాగ్రతలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి, అంజమ్మ, సిబ్బంది నరేష్‌రెడ్డి, నర్సింహ, బాలు తదితరులు ఉన్నారు.



మాధవస్వామినగర్‌లో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేస్తున్న వైద్యులు



జూపల్లిలో జీవాలకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మాధవస్వామినగర్‌లో గురువారం వెయ్యి గొర్రెలకు, 150 మేకలకు పశువైద్యాధికారి యాదగిరి నట్టల నివారణ మందుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్య అధికారి యాదగిరి తెలియజేశారు. కార్యక్రమంలో శివకుమార్, శివరాం, నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'మీల్స్ ఆన్ వీల్స్'

కల్వకుర్తిరూరల్: ప్రపంచ వ్యాప్తంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చేపడుతూ ఆకలితో ఉన్న వారికి భోజనం అందించే గొప్ప కార్యక్రమం లయన్స్ క్లబ్ ద్వార నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేశ్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో లయన్స్ క్లబ్ గవర్నర్ జూలూరు రఘు వివాహ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులకు అన్నదానం చేయడం గొప్ప విషయం అన్నారు. మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేశ్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు విభిన్న రీతిలో చేపడుతున్నామన్నారు. ఈ మేరకు మార్కెట్‌యార్డులో 620 మందికి అన్నదానం చేశామని చెప్పారు. కార్యక్రమంలో



అన్నదానం చేస్తున్న రమేశ్ బాబు

క్లబ్ కార్యదర్శి లయన్ చిగుళ్లపల్లి శ్రీధర్, కిషన్, శ్రీనివాస్, మార్కెట్ సెకరెట్రీ భగవంతు, సూపర్‌వైజర్ శ్రీనివాస్, గోవిందు కృష్ణయ్య, రమేశ్, పోల హరి, ప్రవీణ్, రాఘవేందర్, జూలూరు ప్రకాశ్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ



డిక్షనరీలు అందిస్తున్న రాఘవేందర్

కల్వకుర్తి: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం రూ.5వేల విలువ గల డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ తహసీల్దార్ కల్మిచర్ల రాఘవేందర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి క్లాస్‌మేట్ క్లబ్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. దాతలు అందించిన సహకారంతో బాగా చదువుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సిద్ధార్థ మహదేవ్, డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్, కోశాధికారి రాజేందర్, శోభన్ బాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్‌ఈడీ బహూకరణ

కల్వకుర్తిరూరల్: మండలంలోని లింగసానిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ రాములు గురువారం రూ.60వేల ఎల్‌ఈడీ టీవీని తమ తల్లిదండ్రులు మల్లమ్మ, నారాయణల జ్ఞాపకార్థం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు అండగా ఉంటామని, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగయ్య, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, బాలనాగయ్య, ఉపాధ్యాయులు మహేశ్వరి, మహేశ్వరం, నెహ్రూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఈడీ టీవీ అందజేస్తున్న రాములు

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



హోమం పూజల్లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఆకుతోట చంద్రకళ, శేషయ్య దంపతులు 25 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో దీక్షా హోమం, వాస్తు మండల ఆరాధన పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పూజలకు హాజరయ్యారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేయిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. పూజల్లో బీఆర్‌ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, కాటం జంబులయ్య, పరశురామ్‌గౌడ్, కేశవులు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

వెల్దండ: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ఏర్పాటు చేసిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత పేదప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని అజిలాపూర్‌కు చెందిన జంగయ్యకు రూ.40వేలు, యాదయ్యకు రూ.52వేలు, మల్లయ్యకు రూ.19వేలు, రాజుకు రూ.15వేలు, ఎంజీతండాకు చెందిన జుమాణికి రూ.36వేలు, చెదురుపల్లికి చెందిన బుజ్జికి రూ.14వేలు, రూప్లాకు రూ.17,500, చెర్కూర్‌కి చెందిన రాములమ్మకు రూ.15వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, సాజ్యానాయక్, శంకర్‌నాయక్, వెంకటేష్, చందుగౌడ్ తదితరులు ఉన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

గేమ్యానాయక్‌తండాను గ్రామపంచాయతీగా ప్రకటించాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కొల్లాపూర్: ముక్కిడిగుండం పంచాయతీ పరిధిలో ఉన్న గేమ్యానాయక్‌తండాను గ్రామపంచాయతీగా ప్రకటించాలని సీపీఎం నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం ఆర్డీఓ హనుమనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గేమ్యానాయక్‌తండాలో 650 మంది ప్రజలు ఉన్నారని, వీరిలో 400 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. తండాలను పంచాయతీలుగా ప్రకటించిన సమయంలో గేమ్యానాయక్ తండాకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గేమ్యానాయక్‌తండాను గ్రామపంచాయతీగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి, శివవర్మ, నాయకులు తారాసింగ్, భాస్కర్, సలీం, రాజు తదితరులున్నారు.

వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

కొల్లాపూర్: పట్టణంలోని విశ్వశాంతి వృద్ధాశ్రమంలో ఎస్‌వీ సౌండ్ మిత్రమండలి సభ్యులు వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మిత్రమండలి సభ్యులు గ్యాస్ పాండు నాలుగో వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం ఆశ్రమానికి నిత్యావసర సరుకులు కూడా అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రహీంపాష, సభ్యులు వెంకటేష్, పరమేష్, యూనూస్, కర్ణ, రాజు, శేఖర్, రాముగౌడ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పీఆర్‌సీ సాధనే లక్ష్యంగా పని చేయాలి

మన్ననూర్: రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులంతా పీఆర్సీ సాధనే లక్ష్యంగా కార్యచరణకు సిద్ధం కావాలని ఐక్య కార్యచరణ సమితి ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ఐకాస సమావేశంలో పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఐకమత్యమే బలంగా కార్యచరణ అమలు కోసం నిధుల సమీకరణ అవసరమని అన్నారు. అదేవిధంగా ఐకాస భవిషత్ కార్యచరణ తదితర అంశాలను సమావేశంలో తీర్మాణం చేశారు. తదుపరి నిర్ణయించే సమావేశానికి ఎస్‌ఎల్‌బీహెచ్‌ఈఎస్ ఉద్యోగులు, కార్మికులంతా విధిగా హాజరు కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, సునిల్, లవకుమార్, యాదయ్య, బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో విద్యుత్ ఉద్యోగులు

అందుబాటులో 900 యూరియా బస్తాలు

లింగాల: యాసంగి సీజన్‌కు అవసరమైన యూరియా సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉందని పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సీఈఓ పాండు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబట్‌పల్లిలో 450 బస్తాలు, లింగాల 450 యూరియా ఉందని వారు తెలిపారు. కావాల్సిన రైతులు భూమికి సంబంధించిన పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ జిరాక్స్‌లతో కార్యాలయంలో సంప్రదించాలని వారు కోరారు.